manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 241 | గురువారం | 16.03.2025



# సీఎం సభకు ముమ్మర ఏర్పాట్లు

- సభా స్థలిని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే
- అధికారులకు పలు సూచనలు

**జనగామ, మన చౌరాస్తా :**

ఈ నెల 16న స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. బుధవారం నియోజకవర్గం లోని శివునిపల్లి శివారులో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీఓలు వెంకన్న, గోపీరామ్, సంబంధిత అధికారుల తో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పర్యవేక్షించారు. ముందుగా హెలీప్యాడ్, సభా స్థలికి సంబంధించిన మ్యాప్ ను పరిశీలించి, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం హెలిప్యాడ్, సభను ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి, పలు సూచనలు జారీ చేశారు. డయాస్, పోడియమ్స్, రైలింగ్లను, పార్కింగ్ స్థలం వద్ద, సభా ప్రాంగణానికి కొంచెం దూరంలో తాగునీటి సౌకర్యం, అలాగే నీడ కోసం షామియానాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు సరిపడా, ముందస్తు జాగ్రత్తలో భాగంగా అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







రేవంత్‌రెడ్డి నోరు 2

## అదుపులో పెట్టుకో..

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ఆర్యవైశ్యులు 3

## ఐక్యతను చాటాలి

- జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ప్రమోద్



న్యాయవాదిపై 3

## చర్యలు తీసుకోవాలి

- బార్ కౌన్సిల్‌కు జనగామ వాసి ఫిర్యాదు

General News



# జిల్లాలో జోరుగా 'ఎల్ఆర్ఎస్'

- రాయితీని సద్వినియోగం చేసుకోవాలి
- 31లోగా ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** అనధికార లే అవుట్ ప్లాట్లు, అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి.. రాయితీని పొందుతూ.. ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని మునిసిపల్ కార్యాలయం, అలాగే రఘునాథపల్లి మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంట వెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్లు జారీ చేయడం జరుగుతోందని వివరించారు. మిగిలిన దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువు లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎల్ఆర్ఎస్ రుసుములు చెల్లించిన వారికి స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేస్తున్నామన్నారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా మునిసిపల్ సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఆస్తి పన్ను గురించి మాట్లాడుతూ.. ప్రతి రోజు రూ. 8 లక్షల నుంచి రూ. పది లక్షల వరకు ఆస్తి పన్నులు వసూలు చేయాలని, పన్ను ఎగవేతదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ 1864 ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఇప్పటి వరకు మున్సిపల్ పరిధిలో 113 మందికి నోటీసులు జారీ చేశారని వెల్లడించారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ పాఠశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులను సందర్శించి, పరీక్ష జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.. గైర్హాజరయ్యారు.. అనే వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరామ్, డీఐఈఓ జితేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.





# బీరప్పకు ప్రత్యేక కాంగ్రెస్ నేతల మొక్కులు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** తమ్మడపల్లి గ్రామంలో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న ప్రజలను చల్లంగా చూడాలని దేవుళ్లకు ప్రత్యేక మొక్కులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల మల్లేశం, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కవిత రాజు, మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లెల సిద్ధారెడ్డి, గిద్దల రమేష్, గుర్రపు బాలరాజు, రమేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా :** ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతకాక, అహంకారంతో అసభ్యంగా మాట్లాడడాన్ని తెలంగాణ సమాజం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. మతిస్థిమితం కోల్పోయి, చెప్పిన హామీలు పూర్తి చేయడం చేతకాక, అడ్డగోలుగా, బజారు మనిషిలా మాట్లాడడం సరికాదన్నారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి ఇవ్వడం అంటే పిచ్చోని చేతికి రాయి చిక్కినట్లుగానే భావించాలన్నారు. తెలంగాణ సాధకుడు, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ నాయకత్వంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మరల తమ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని పల్లా ధీమా వ్యక్తం చేశారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**జనగామ రూరల్, మన చౌరాస్తా :** జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.6 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, మాజీ సర్పంచ్ గుండె శ్రీలత శ్రీధర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ తుపాకుల రాములు, సాదం మధుసూదన్, ముక్కెర యాదగిరి, నాయకులు నామాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




Local News



# ఆర్యవైశ్యులు ఐక్యత చాటాలి

- జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ప్రమోద్
- బచ్చన్నపేట మండల కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ఆర్యవైశ్యులు సంఘటితంగా ముందుకు నడవాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొడవటూరు సిద్ధలగుట్ట శ్రీవాసవీ నిత్యాన్న సత్రంలో బుధవారం జిల్లా బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన బచ్చన్న పేట మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శి పులిగిల్ల కనకయ్య, కోశాధికారి కాపర్తి హరిప్రసాద్, ముఖ్య సలహాదారులు జిల్లా బుచ్చయ్య, గందె బాలకిషన్, జిల్లా శివకుమార్, పులిగిల్ల అంజయ్య, రామిని మదన్, శర్విరాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పిన్నా సురేందర్, పులిగిల్ల పూర్ణచందర్, పుసనాల రమేష్, బుస్సా ఉప్పలయ్య, జిల్లా రాజేశ్వర్, వీరమల్లయ్య, సహాయ కార్యదర్శి మొగులపల్లి వెంకన్న, దొంతుల అజయ్, దొంతుల రాజు, కొత్త శ్రీనివాస్, గౌతు సంతోష్, కందుకూరి శ్రీనివాస్, ఓరుగంటి వెంకటేశం, కాపర్తి జగదీశ్వర్, జిల్లా హరికిషన్ తో పాటు 22 మంది కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రమోద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యత మన అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జిల్లాలో ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటామని, సేవా కార్య



క్రమాలను కూడా మరింత విస్తృతం చేస్తామన్నారు. ప్రస్తుత నూతన మండల కమిటీ చురుకుగా పనిచేస్తూ మన ఉన్నతికి బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు జిల్లా రాజేశ్వర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, కోశాధికారి బెజుగం భిక్షపతి, లయన్ రీజియన్ చైర్మన్ పడకండి రవీందర్, జోన్ చైర్మన్ మాశెట్టి వేణుగోపాల్, వాసవీ ఉపాసకులు తెలంగాణ ధార్మిక సంస్థ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజ య్య స్వామి, జనగామ, సిద్దిపేట జిల్లాలకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు వంగపల్లి వెంకటేశం, దొంతుల చంద్రమౌళి, తడక లింగం, పోకల లింగయ్య, పజ్జూరి జయహరి, మహంకాళి హరిచంద్ర గుప్తా, కొత్తపల్లి కాశీపతి ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలి

- బార్‌కౌన్సిల్‌లో ఫిర్యాదు చేసిన జనగామ వాసి

**జనగామ, మన చౌరాస్తా :**

జనగామ జిల్లాకు చెందిన ఓ న్యాయవాది తన వృత్తిని అడ్డు పెట్టుకుని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని జనగామ పట్టణానికి చెందిన తిప్పారపు ఉపేందర్ బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని హైకోర్టు బార్ కౌన్సిల్ సెక్రటరీ నాగలక్ష్మికి ఫిర్యాదు కాపీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓ ప్లాటు విషయంలో పెద్ద మనిషిగా వచ్చిన తనపై జనగామకు చెందిన న్యాయవాది ఎండబట్ల శ్రీహరి కొందరు అనుచరులతో కలిసి గతంలో హత్యాయత్నం చేయించారని తెలిపారు. ఈ కేసులో వారు జైలుకు కూడా వెళ్లొచ్చారని



తెలిపారు. అయినా శ్రీహరి తీరు మారలేదన్నారు. తాజాగా కేసు వాపసు తీసుకోకుంటే చంపుతానంటూ బెదిరిస్తున్నారని వాపోయారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ న్యాయవాద వృత్తికి మచ్చ తెస్తున్న శ్రీహరిపై చర్యలు తీసుకోవాలని బార్ కౌన్సిల్‌ను కోరినట్టు ఉపేందర్ తెలిపారు.




# 'కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి'

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య, ఒక్లే విద్యాసంస్థలు 2024- 2025 విద్యా సంవత్సరం పూర్తిగా అవ్వక ముందుకే నూతన సంవత్సరం అయినా 2025-2026 సంవత్సరం అడ్మిషన్స్ చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ ఆరోపించారు. నిబంధనలు పాటించని ఈ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల ఏఈఓ కన్నయ్యకు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని శ్రీచైతన్య, ఒక్లే విద్యాసంస్థలు నిబంధనలు పాటించడం లేదని, 2025-2026 సంవత్సరం అడ్మిషన్స్ చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు ఇప్పటికే పుస్తకాలు అందిస్తున్నారని, అమ్మకానికి పెట్టారని వారు తెలియజేశారు. నూతన సంవత్సరానికి సంబంధించిన పుస్తకాలు ఇప్పుడే తీసుకువచ్చి విద్యార్థులను కొనుక్కోవాలని వారి తల్లిదండ్రులకు ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. దీనిపైన విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బీఎస్‌కే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దుర్గాప్రసాద్ ఎన్నిక



**వరంగల్, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం(ఆర్బీఎస్‌కే) వైద్యాధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హనుమకొండ గోపాలపురం చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిజిలి దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారని ఎన్నికల కమిటీ చైర్మన్ డాక్టర్ గుండా రవీందర్ ప్రకటించారు. పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యాధికారుల సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ వలబోజు మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బిజిలి దుర్గాప్రసాద్, కోశాధికారిగా డాక్టర్ బండి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీని పలువురు అభినందించారు



# విద్యార్థులకు తాగునీరు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** గత కొన్ని రోజులుగా పడమటి కేశవపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాటర్ ఫిల్టర్ షెడ్ రిపేర్ చేయకపోవడంతో విద్యార్థులు తాగునీరుకు ఇబ్బంది పడుతున్నారు. హెచ్‌ఎం విజయ ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ వెంటనే స్పందించారు. రూ.14 వేలు వెచ్చించి వాటర్ ఫిల్టర్ షెడ్ ను రిపేర్ చేయించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మాళవిక మోహనా.. మజాకా..!

## అభిమానికి దిమ్మతిరిగే రిప్లే

హీరోయిన్స్ పెళ్లి వార్తలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి. ఆ హీరోయిన్ పెళ్లి చేసుకుంటుంది. ఈ హీరోతో ఎఫైర్ పెట్టుకుంది అంటూ నిత్యం ఎదో ఒక న్యూస్ చక్కర్లు కొడుతూనే ఉంటాయి. ఇప్పటికే సినిమా ఇండస్ట్రీలో వయసు పెరిగిన పెళ్లి చేసుకోని హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. సాధారణంగా హీరోయిన్స్ కు 28 దాటితే పెళ్ళెప్పుడు అంటూ ప్రశ్నల వర్షా లు కురిపిస్తూ ఉంటారు. తాజాగా లో హీరోయిన్ కు కూడా ఇదే ప్రశ్న ఎదురైంది. కానీ కాస్త వెరైటీగా.. ఓ హాట్ బ్యూటీని ఓ అభిమాని పెళ్లి చేసుకుంటాను అంటూ ప్రపోజ్ చేశాడు. దాని ఆ హీరోయిన్ ఇచ్చిన ఆన్సర్ వింటే మైండ్ బ్లాంక్ అవ్వుద్ది. ఇంతకూ ఆ హాట్ బ్యూటీ ఎవరో తెలుసా..? ఇండస్ట్రీలో చాలా మంది క్రేజీ బ్యూటీలు ఉన్నారు వారిలో ఈ అమ్మడు ఒకరు. చేసింది తక్కువ సినిమాలే అయినా తన అందంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. ఆమె ఎవరో కాదు తమిళ్ బ్యూటీ మాళవిక మోహనన్. 2013లో బట్టం బోలే సినిమాతో మలయాళీ సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో రజినీకాంత్ హీరోగా నటించిన పెట్టా చిత్రంలో కనిపించింది. ఈ మూవీతో తమిళం ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత కోలీవుడ్ ఇండస్ట్రీలో వరుస ఆఫర్స్ అందుకుంది. ధనుష్, విజయ్ దళపతి వంటి స్టార్ హీరోలతో కలిసి నటించిన మాళవిక.. ఇప్పుడు తెలుగులోకి ఎంట్రీ ఇవ్వనుంది. ప్రస్తుతం యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది. కాగా తాజాగా సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించింది ఈ ముద్దుగుమ్మ . అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పింది ఈ చిన్నది. అయితే ఓ అభిమాని మాళవికాను పెళ్లి చేసుకుంటానని అన్నాడు. దానికి మాళవిక ఆసక్తికర సమాధానం ఇచ్చింది. మిమ్మల్ని పెళ్లి చేసుకుంటా.. మీరు కోరుకునే భర్త.. మంచి భర్తగా ఉండేందుకు ఏం చేయాలి.. ది బెస్ట్ హజ్బెండ్‌లా ఉండాలని అనుకుంటున్నాను అని అన్నాడు. దానికి నేను ఇప్పుడు పెళ్లికి సిద్దంగా లేను.. ఇప్పుడు నాకు భర్త వద్దు అని సమాధానం ఇచ్చింది మాళవిక మోహనన్.

